## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 97 | సోమవారం, నవంబర్ 4, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## బీసీ కులగణనకు
# డెడికేటెడ్ కమిషన్




**నేడే ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం**
**హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ**
**కమిషన్ ఏర్పాటుకు నిర్ణయం.. చైర్మన్, ముగ్గురు సభ్యులు!**
**చిత్తశుద్ధితో ఉన్నామన్న రేవంత్.. 6 నుంచి రాష్ట్రంలో కులగణన**

హైదరాబాద్, నవంబరు 3 : రాష్ట్రంలో బీసీ జనాభా గణనకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీసీల లెక్కలు తీసేందుకు బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సోమవారంలోగా కమిషన్‌ను ఏర్పాటు చేసి అందుకు సంబంధించిన జీవో జారీ చేయాలని

(మిగతా 2వ పేజీలో)

## వక్ఫ్ సవరణ బిల్లు: చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకుంటారన్న దానిపై సర్వత్రా ఆసక్తి



**పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ బిల్లు తీసుకురానున్న కేంద్రం**
**ఆ బిల్లుకు మద్దతు ఇవ్వవద్దంటూ చంద్రబాబుకు ముస్లిం నేతల విజ్ఞప్తి**
**ఎన్డీయేలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ**
**చంద్రబాబుకు ఇబ్బందికరంగా మారిన తాజా పరిణామాలు!**

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లు తీసుకువచ్చేందుకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో, ముస్లిం వర్గాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో, కేంద్రం తీసుకురానున్న వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలంటూ టీడీపీ ముస్లిం నేతలు ఇటీవల సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందించారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మహ్మద్ ఫజ్లుర్ రహీమ్ ముజాదిది నేతృత్వంలో ముస్లిం నేతలు చంద్రబాబును కలిశారు. వక్ఫ్ సవరణ బిల్లు-2024కి మద్దతు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. మరి, సొంత పార్టీకి చెందిన ముస్లిం నేతల విజ్ఞప్తి పట్ల చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా

(మిగతా 2వ పేజీలో)



## అనుమతుల్లేకుండా టెండర్లు ఎలా పిలిచారు?

**మత్స్యకారుల జీవితాల్లో మట్టికొట్టిన సర్కార్: కేటీఆర్**



## రాహుల్ పర్యటన గంటే..

**ఎన్నికల బిజీ షెడ్యూల్‌లోనూ కులగణన సదస్సుకు..: మహేశ్ గౌడ్**



## వంద గజాల లోపు ఇళ్లకు ప్లాన్ అప్రూవల్ అవసరం లేదు: మంత్రి నారాయణ

**విశాఖలో అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష**
**300 గజాలలోపు గృహాలకు సులువుగా అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు**




## ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**తొలి రోజు గవర్నర్ ప్రసంగం.. పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు**



## వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ: ప్రియాంక గాంధీ

వయనాడ్: వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ అని ప్రశంసలు కురిపించారు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ. ఇదే సమయంలో బీజేపీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ ప్రభుత్వం ప్రజాక్షేమం కోసం కాకుండా వ్యాపారవేత్తల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందంటూ కామెంట్స్ చేశారు. వయనాడ్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రియాంక గాంధీ

(మిగతా 2వ పేజీలో)

# నీటిపారుదలశాఖ.. సీఈ, ఈఎన్‌సీపై చర్యలు

**రాహుల్‌బొజ్జాను ఆదేశించిన మంత్రి ఉత్తమ్**
**'సీతారామ' ప్రాజెక్టుపై సమీక్షలో.. మంత్రుల ముందే.. సీఈ వర్సెస్ ఈఎన్‌సీ**
**నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు.. అధికారులకు మంత్రి ఉత్తమ్ వార్నింగ్**

హైదరాబాద్, నవంబరు 3 : నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్(సీఈ) ఎం.శ్రీనివాసరెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్(ఈఎన్‌సీ-జనరల్) జి.అనిల్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆ శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జాను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టులో అనుమతుల్లేకుండా డిస్ట్రిబ్యూటరీ నిర్మాణం, అనుబంధ పనుల టెండర్ల నిర్వహణలో జరిగిన తప్పిదాలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి.. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అనుమతుల్లేకుండా పనులు చేపట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సందర్భంగా.. డిస్ట్రిబ్యూటరీలు, ఇతర పనులకు పరిపాలనపర అనుమతుల కోసం ప్రతిపాదనలను సమర్పించినా, ఈఎన్‌సీ(జనరల్) సహకరించడం లేదని సీఈ ఆరోపణలు

(మిగతా 2వ పేజీలో)





## ఇది రాజ్యాంగంపై నేరుగా దాడే: వైఎస్ జగన్

**సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టులపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు**
**వారిని నిర్బంధించడం ప్రాథమిక హక్కులను కాలరాయడమే**
**పోలీసుల అధికార దుర్వినియోగం క్షమార్హం కాదు**
**వీటిని ఆపకపోతే హక్కుల పరిరక్షణకు చట్టపరంగా చర్యలు**

# బీసీ కులగణనకు డెడికేటెడ్ కమిషన్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలను శాస్త్రీయమైన పద్ధతిలో తేల్చేందుకు డెడికేటెడ్ కమిషన్‌ను రెండు వారాల్లో నియమించాలంటూ హైకోర్టు అక్టోబరు 30న ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. బీసీల జనాభాను లెక్కించే పనిని బీసీ కమిషన్‌కు అప్పగించడం చెల్లదని, ఇందుకు రాజ్యాంగంలోని నిబంధనలు అంగీకరించవని పేర్కొంటూ మాజీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా లెక్కలు తేల్చేందుకు ప్రత్యేక కమిషన్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో అందుబాటులో ఉన్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తోపాటు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు లేవనెత్తిన అంశాలపై సమీక్షించారు. అందరి ఏకాభిప్రాయం మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**బీసీ కులగణనపై చిత్తశుద్ధితో ఉన్నాం..**

బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఈ నెల 6 నుంచి కులగణన ప్రారంభించనున్న నేపథ్యంలో.. బీసీ రిజర్వేషన్లపై భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కోర్టు తీర్పులకు అనుగుణంగా నడచుకోవాలని అన్నారు. కాగా, బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్న



ప్రభుత్వ నిర్ణయాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య స్వాగతించారు. రాష్ట్రంలోని బీసీ సమాజం తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉందని, బీసీలపై ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అన్నారు.

**కమిషన్‌కు చైర్మన్, ముగ్గురు సభ్యులు..**

బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను చైర్మన్, ముగ్గురు సభ్యులు, ఒక మెంబర్ సెక్రటరీతో ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఏర్పాటైన రాష్ట్ర బీసీ కమిషన్‌కు కూడా చైర్మన్, ముగ్గురు సభ్యులతోపాటు ఒక మెంబర్ సెక్రటరీ ఉన్న విషయం తెలిసిందే.

# రాహుల్ పర్యాటన గంటే..

## ఎన్నికల బిజీ షెడ్యూల్‌లోనూ

## కులగణన సదస్సుకు..: మహేశ్ గౌడ్

హైదరాబాద్, నవంబరు 3 : మహారాష్ట్ర, ఝూర?ండ్ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నా కానీ.. టీపీసీసీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కులగణన సదస్సుకు అగ్రనేత రాహుల్ గాంధీ వస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ చెప్పారు. ఈ అంశానికి ఆయన అంత ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని బోయినపల్లిలోని గాంధీ నాలెడ్జ్ సెంటర్లో కులగణనపై సదస్సు జరగనున్న నేపథ్యంలో.. రాహుల్ సాయంత్రం 5 గంటలకు రానున్నారని వెల్లడించారు. బిజీ షెడ్యూల్ ఉండటంతో ఇక్కడ ఆయన గంటసేపు మాత్రమే ఉంటారన్నారు. ఆదివారం గాం?ధీభవన్‌లో ఆ సదస్సు సన్నాహక సమావేశం జరిగింది. ఏఐసీసీ నేత కొప్పుల రాజు, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. కులగణన చేపట్టి ఆయా వర్గాల జనాభా ప్రకారం సంపద పంపిణీ జరగలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. అందుకే కులగణనను కాంగ్రెస్ ప్రాధాన్య అంశంగా స్వీకరించిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. బీఆర్ఎసలో కొలువుల కొట్లాట మొదలైందని ఎంపీ చామల ఆరోపించారు. కేసీఆర్ రిటైర్ కావడంతో బీఆర్ఎసలో అధ్యక్ష పదవి ఖాళీ అయిందని, దాని కోసం బావబామ్మర్దులైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు తన్నుకుంటున్నారన్నారన్నారు. అందులో భాగంగానే సర్కారుపై విషం చిమ్ముతూ చెరో దిక్కు ఉరుకులాడుతున్నారని విమర్శించారు. ఏదేమైనా అధ్యక్ష పదవి ఎవరికో ముందు తేల్చుకోవాలన్నారు. పది నెలల కాంగ్రెస్ పాలన, పదేళ్ల బీఆర్ఎస్ పాలనపైన చర్చకు సిద్ధమా



అంటూ హరీశ్‌కు సవాల్ విసిరారు. మీడియా ప్రశ్నలకు జవాబు చెప్పాల్సి వస్తుందనే కేటీఆర్, హరీశ్ ఎక్స్ వేదికగా విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామంటూ ఇచ్చిన మాటను సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలోని యాదవుల తరఫున సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## వంద గజాల లోపు ఇళ్లకు ప్లాన్ అప్రూవల్

## అవసరం లేదు: మంత్రి నారాయణ

**విశాఖలో అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష**

**300 గజాలలోపు గృహాలకు సులువుగా అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు**

పేద గృహ నిర్మాణదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నగరాల్లో నిర్మించే వంద గజాల్లోపు గృహాలకు ప్లాన్ మంజూరు ప్రక్రియను ప్రభుత్వం మినహాయించింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ ప్రకటించారు. అంటే రెండు సెంట్ల లోపు ఇళ్ల నిర్మాణం చేసుకునే వారు ప్లాన్ మంజూరు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. శనివారం ఆయన విశాఖ జిల్లా ఇన్ చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్‌తో కలిసి జీవీఎంసీ, వీఎంఆర్డీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేద, మధ్యతరగతి ప్రజల ఇబ్బందులను తొలగించేలా భవన నిర్మాణ అనుమతుల విధానాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. 300 గజాల్లోపు గృహాలకు ఈజీగా ప్లాన్ అప్రూవల్ వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. వివిధ అంశాలపై అధికారులతో మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వయనాడ్ ప్రజలకు

## పోరాడే ధైర్యం ఎక్కువ: ప్రియాంక గాంధీ

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వయనాడ్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ..'వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ. వయనాడ్ ప్రజలు అణచివేతదారులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఏ మతానికి చెందిన వారైనా అందరూ కలిసి జీవించే భూమి వయనాడ్. పజాస్సి రాజా, తలక్కల్ చంతు, ఎడచెన కుంకన్ వంటి నాయకుల స్ఫూర్తి కలిగిన బలమైన చరిత్ర మీకు ఉంది. మీరు ఎల్లప్పుడూ సరైన దాని కోసం పోరాడారు. అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తారు. ఇదే సమయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై ప్రియాంక సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ప్రియాంక.. తన వ్యాపార మిత్రుల కోసమే మోదీ ప్రభుత్వం పనిచేస్తుంది. దేశంలో నిరుద్యోగుల గురించి మోదీ సర్కార్ ఏనాడు ఆలోచించదు. మెరుగైన ఆరోగ్యం, విద్య కోసం కార్యక్రమాలు చేపట్టడం లేదు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే బీజేపీకి ఉండదు. ఏం చేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యం. ప్రజలను విడగొట్టడం, విద్వేషాన్ని వ్యాప్తి చేయడం, ప్రజాస్వామిక సంస్థలను నీరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోదీ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. అలాగే, రాహుల్ గాంధీని విమర్శించడమే బీజేపీ పనిగా పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పుకొచ్చారు. కానీ, వయానాడ్ ప్రజలకు రాహుల్‌కు ఎప్పుడూ అండగానే ఉన్నారని ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వయనాడ్‌లో నవంబర్ 13వ తేదీన పార్లమెంట్ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుంది. కాంగ్రెస్ తరఫున ప్రియాంక గాంధీ బరిలో ఉండగా.. బీజేపీ తరఫున నవ్య హరిదాస్ పోటీలో ఉన్నారు. ఇక, కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే.

# నీటిపారుదలశాఖ..
# సీఈ, ఈఎన్‌సీపై చర్యలు



చేశారు. దీనికి ఈఎన్‌సీ స్పందిస్తూ.. తమకు సవివర అంచనాలు(డిటైల్డ్ ఎస్టిమేట్స్) అందలేదని బదులిచ్చినట్లు తెలిసింది. ఈ వివరాలు లేకుండా అనుమతులు ఇస్తే.. అంచనాలు భారీగా పెరిగే ప్రమాదముందని వివరించారు. దాంతో సీఈ పెద్దగా అరుస్తూ.. ప్రభుత్వ ఆదేశాలతోనే టెండర్లను ఆహ్వానించినట్లు బదులిచ్చారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. మంత్రుల ముందే ఒకరినొకరు ఏకవచనంతో పిలుచుకోవడంతో.. ఉత్తమ్ సీరియస్ అయినట్లు సమాచారం. దాంతో.. సీఈ, ఈఎన్‌సీని పిలిపించుకుని, తగిన చర్యలు తీసుకోవాలంటూ నీటిపారుదల ముఖ్య కార్యదర్శి రాహుల్‌బొజ్జాను మంత్రి ఆదేశించారు. కాగా.. సీతారామ ఎత్తిపోతల పథకానికి రూ.7,926.14 కోట్ల అంచనాతో 2016 ఫిబ్రవరి 18న పరిపాలనపర అనుమతులివ్వగా, 2018 ఆగస్టులో రూ.13,057 కోట్లకు పెంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దీనిని తప్పుబటుతూ రాష్ట్ర మంత్రులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదే విషయాన్ని గుర్తు చేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆదివారం సామాజిక మాధ్యమం వేదికగా కేటీఆర్ ఆరోపణలు చేశారు.

**గత నెలలోనే ప్రతిపాదనలు**

డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం, ఇతర పనులకు పరిపాలనాపరమైన అనుమతులు జారీ చేయాలని కోరుతూ కొత్తగూడెం సీఈ గత నెలలో నీటిపారుదల శాఖకు ప్రతిపాదనలు పంపించారు. డిటైల్డ్ ఎస్టిమేట్స్, డిజైన్లు, డ్రాయింగ్స్ లేకపోవడంతో వాటిని సమర్పించాలని కోరుతూ ఈఎన్‌సీ(జనరల్) ఆ ప్రతిపాదనలను వెనక్కి పంపారు. గత నెలలో నిర్వహించిన ఓ సమీక్షలో మంత్రులు ఆదేశించడంతో ప్రాజెక్టు అధికారులు తొందరపడి టెండర్లను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. పరిపాలనాపరమైన అనుమతులే కాకుండా.. ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా టెండర్లను ఆహ్వానించడం నిబంధనల ఉల్లంఘననే అని నీటిపారుదల శాఖలో చర్చ జరుగుతోంది. అయితే.. మంత్రుల సమీక్ష మినట్స్‌లో.. తక్షణమే టెండర్లను నిర్వహించాలని మంత్రులు ఆదేశించిట్లు స్పష్టంగా ఉందని, అందుకే టెండర్లను పిలిచినట్లు బాధ్యులైన అధికారులు చెబుతున్నట్లు సమాచారం.

**బిడ్లను తెరవడానికి అనుమతులు తప్పనిసరి**

డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం, ఇతర పనులకు సంబంధించిన ఆరు టెండర్లకు ఈ నెల 8తో, ఒక టెండర్‌కు ఈ నెల 4తో బిడ్ల దాఖలు గడువు ముగియనుంది. కమిషనరేట్ ఆఫ్ టెండర్స్(సీఓటీ)లోని చీఫ్ ఇంజనీర్ల కమిటీ బిడ్లను పరిశీలించి ఎల్-1 బిడ్డర్‌ను ఖరారు చేయాల్సి ఉంటుంది. సంబంధిత పనులకు పరిపాలనపర అనుమతులు, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా బిడ్లను తెరిచి.. పరిశీలించడానికి నిబంధనలు ఒప్పుకోవని అధికారవర్గాలు గుర్తుచేస్తున్నారు. ఇదే విషయాన్ని ఈఎన్‌సీ(జనరల్) పదేపదే ప్రస్తావించడమే వివాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యుడీషియల్ విచారణ జరుగుతోంది. విజిలెన్స్ విచారణలు కూడా అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న విషయం తెలిసిందే..!

## వక్ఫ్ సవరణ బిల్లు: చంద్రబాబు

## ఏ నిర్ణయం తీసుకుంటారన్న దానిపై సర్వత్రా ఆసక్తి

మారింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయేకి భాగస్వామ్యపక్షంగా టీడీపీ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. వక్ఫ్ బిల్లును వ్యతిరేకించడమేంటే ఎన్డీయేను వ్యతిరేకించడమే అవుతుంది. ఇదిలా ఉంటే... లోక్ సభలో ఈ బిల్లు ఆమోదం పొందాలంటే టీడీపీ మద్దతు ఎంతో అవసరం. టీడీపీకి 16 మంది ఎంపీల బలం ఉంది. మరోవైపు పార్టీ ప్రయోజనాలు, రాష్ట్రంలో ముస్లింల మద్దతు... ఇలా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని చూస్తే వక్ఫ్ సవరణ బిల్లు చంద్రబాబుకు ఇబ్బందికరంగా మారనుంది. చంద్రబాబును కలిసిన టీడీపీ ముస్లిం నేతలు, ఈ వక్ఫ్ సవరణ బిల్లు-2024 ముస్లిం సమాజానికి హానికరం అని పేర్కొన్నారు. అక్టోబరు 23న చంద్రబాబును కలిసిన వారిలో రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, మండలి మాజీ చైర్మన్ షరీఫ్ కూడా ఉన్నారు. ఈ వక్ఫ్ సవరణ బిల్లు తప్పుడు ప్రయోజనాలతో కూడుకున్నదని వారు చంద్రబాబుకు వివరించారు. ముస్లిం నేతల విజ్ఞప్తి పట్ల చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమిలోని ఇతర భాగస్వాములతో చర్చించి ఓ నిర్ణయానికి వస్తామని తెలిపారు. కాగా, ముస్లిం నేతలు చంద్రబాబును కలిసిన అనంతరం కీలక పరిణామం చోటుచేసుకుంది. టీడీపీ అధినాయకత్వం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీఎస్ అమీర్ బాబును ఢిల్లీ పంపించింది. ఢిల్లీలో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఇతర ముస్లిం సంఘాల నేతలను కలిసి, వక్ఫ్ సవరణ బిల్లు పట్ల ఉన్న అభ్యంతరాలపై చర్చించాలని అమీర్ బాబుకు సూచించింది.

# అనుమతుల్లేకుండా టెండర్లు ఎలా పిలిచారు?

**మత్స్యకారుల జీవితాల్లో మట్టికొట్టిన సర్కార్: కేటీఆర్**

హైదరాబాద్, నవంబరు 3 : "అవినీతి జరిగిందని బురదజల్లి.. కాళేశ్వరం ప్రాజెక్టు మీద కక్షగట్టి రైతుల పొట్టగొట్టిన మీరు.. సీతారామ ఎత్తిపోతల పథకానికి అనుమతి లేకుండానే రూ.1074కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారు?" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజాపాలన అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు.. ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారని ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన నిలదీశారు. కాగా.. తెలంగాణలోని మత్స్యకారుల జీవితాల్లో రేవంత్ సర్కార్ మట్టికొట్టిందని, కాంగ్రెస్ పాలనలో పథకాలను నామరూపాల్లేకుండా చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. మూసీ మురికిలో కోట్లు కుమ్మరించడంపై ఉన్నప్రేమ.. జలాశయాల్లో జలపుష్పాలను వదలడంలో లేదని, ముదిరాజ్ సోదరుల దీనస్థితిపై ప్రభుత్వం ఏమాత్రం దృష్టిపెట్టడం లేదని ఆయన విమర్శించారు.

# ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**తొలి రోజు గవర్నర్ ప్రసంగం**

**పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు**

**11 వ తేదీ ఉదయం 10 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం**

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నాయి. పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు ప్రణాళిక తయారు చేశారు. తొలి రోజు గవర్నర్ ప్రసంగం ఉంటుంది. అదే రోజు ఉదయం 10 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. బడ్జెట్‌తో పాటు ప్రభుత్వం ఇతర బిల్లులను సభ ముందు ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కసరత్తు చేస్తున్నారు.



# ఇది రాజ్యాంగంపై నేరుగా దాడే: వైఎస్ జగన్

**సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టులపై**

**వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు**

**వారిని నిర్బంధించడం ప్రాథమిక హక్కులను కాలరాయడమే**

**పోలీసుల అధికార దుర్వినియోగం క్షమార్హం కాదు**

**వీటిని ఆపకపోతే హక్కుల పరిరక్షణకు చట్టపరంగా చర్యలు**

అమరావతి: టీడీపీ నేతల ప్రోద్బలంతో రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియా కార్యకర్తలను పోలీసులు అక్రమంగా నిర్బంధించడాన్ని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తన "ఎక్స్" ఖాతాలో తీవ్రంగా ఖండించారు. దీన్ని తక్షణం ఆపకుంటే చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. "సోషల్ మీడియా కార్యకర్తలను నిర్బంధించడం అంటే వారి ప్రాథమిక హక్కులను కాలరాయడమే.. రాజ్యాంగంపై ప్రత్యక్షంగా దాడి చేయడమే. టీడీపీ నాయకుల ప్రభావంతో, రాజకీయ ప్రేరేపిత చర్యల్లో భాగంగా సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేసి, కస్టడీలో వారి పట్ల అమానవీయంగా ప్రవర్తించడం అన్ని ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా ఉల్లంఘించడమే. పోలీసుల అధికార దుర్వినియోగం క్షమించరానిది. భావవ్యక్తీకరణ హక్కులకు విరుద్ధమైనది. ఈ రాజకీయ ప్రేరేపిత చర్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. వీటిని తక్షణమే ఆపకుంటే సోషల్ మీడియా కార్యకర్తల హక్కులను పరిరక్షించడానికి, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకాడబోం" అని హెచ్చరించారు.



## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జూలకంటి కుటుంబం

జనసముద్రం న్యూస్, నవంబర్ 3, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, మాచర్ల నియోజకవర్గం. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ శ్రీ మల్లికార్జున స్వామిని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తనయులు జూలకంటి గౌతంరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి ఆదివారం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారికి ఆలయ మర్యాదలు నిర్వ హించారు. అనంతరం జూలకంటి గౌతమ్ రెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.





## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పామిడి సమన్వయ నాయకుడు ఆర్ఆర్ రమేష్

జనసముద్రం న్యూస్ నవంబర్ 03 ( పామిడి )

గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు పామిడి మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచన మేరకు, హిందూ సోదర, సోదరీ మణులకు పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా పామిడి పట్టణంలో వెలిసిన ప్రముఖ శైవ క్షేత్రమైన భోగేశ్వర స్వామి మూల విరాట్ ని దర్శించుకోడానికి పెద్ద ఎత్తున భక్తాదులు వచ్చే అవకాశం ఉన్నందున దేవాలయం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఆలయ ప్రధాన అర్చకులకు సూచించిన పామిడి మండల సమన్వయకర్త ఆర్ ఆర్ రమేష్ అదే విధంగా వడ్డే గేరు కాలనీ లో నూతన రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించడం జరిగింది.



## ప్రయాణికులు కూర్చునే బెంచి పై పడుకున్న రైల్వే కళాసి

### - లేచి కూర్చోమని చెప్పిన ప్రయాణికులను పచ్చి బూతులు తిట్టినా రైల్వే కళాశి

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,నవంబర్3, విశాఖపట్నం రైల్వే స్టేషన్ లోని 6వ నంబర్ ప్లాట్ఫారం పై బెంచి పై నిద్రిస్తున్న రైల్వే కలాసి నీ లేచి కూర్చుని తమకు కూర్చోడానికి కొంత స్థలం ఇమ్మని కోరగా ఆ కలాశి తమను పచ్చి బూతులు తిట్టడని కొందరు ప్రయాణికులు చెబుతున్నారు,,దిక్కున్నకాడికి వెళ్ళి చెప్పుకొండని తనను ఎవరూ ఏమీ చేయలేరని అన్నడని కొందరు ప్రయాణికులు చెబుతున్నారు,,ఆ సమయంలో రైల్వే కలాసి మద్యం సేవించి వున్నాడని చెబుతున్నారు,,ఇంతలో తాము వెళ్ళవలసిన రైలు రావడం వలన తామవెళ్ళి పోయామని చెబుతున్నారు,రైల్వే ప్లాట్ ఫార్మ్ లా పై బెంచీలు ప్రయాణికులు విశ్రాంతుబతీసుకోవడానికి మాత్రమేనని రైల్వేకళాశీలు మద్యం సేవించి పడుకోవడం కోసం కాదని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు,,ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు రైల్వే స్టేషన్ లో జరుగకుండా సంబంధిత రైల్వే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తాము కోరుకుంటున్నామని చెబుతున్నారు,,



## కార్యకర్తల సంక్షేమం తెదేపా లక్ష్యం సంగా తేజస్విని

జన సముద్రం న్యూస్,03నవంబర్,అనంతపురం.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఎంఎల్ఏ దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ గారి ఆధ్వర్యంలో 42వ డివిజన్ పరిధిలో విస్తృతంగా టిడిపి పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వ నమోదు %ం% పునరుద్ధరణ చేపట్టడమైనది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, డివిజన్ నాయకులు సంగా పవన్ కుమార్, జ్యోతి, శ్యామ్ పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలి

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి కలెక్టరేట్ - జనసముద్రం దినపత్రిక నవంబర్,3

ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....ఈ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ నాలుగు నెలల కొద్దికాలంలోనే ఏవైతే ప్రజలకు అందాలో మరియు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. వంద రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంతో వాడవాడలో ప్రజల వద్దకు వెళ్ళాం. వారందరూ ఇది ఒక మంచి ప్రభుత్వం అని నిరాజనాలు పలికారు. గ్రామసీమల్లో వెలుగులు నింపడానికి పల్లె పండుగ కార్యక్రమంలో రోడ్లు డ్రైనేజీలు త్రాగునీటి సౌకర్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వంద రోజుల్లో చెప్పిన ప్రతి పని చేయడమైంది. జిల్లాలో సుమారు 65 లక్షల పెన్షన్లు ఇస్తున్నాం. గత ప్రభుత్వం మాదిరి కాకుండా ప్రజలకు ఉచితంగా ఇసుకను అందజేస్తున్నాం. మొదటి మంత్రివర్గ సమావేశంలోనే నిరుద్యోగుల కోసం డీఎస్సీ ని ప్రకటించి ప్రజల ప్రభుత్వంగా నిరూపించుకున్నాం. మనకు కరువుతో ఉన్న మండలాల్లో రైతులకు కర్షకులకు ప్రజలకు ఇన్చార్జి మంత్రివర్యులు ఆధ్వర్యంలో పూర్తిగా సహాయ సహకారాలు అందించి ప్రభుత్వ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయడానికి కృషి చేస్తాం. రాయచోటి నియోజకవర్గం లో వర్షాభావంతో నీటి సమస్యలు ఉన్నాయి. ఆరు మండలాల్లో నీటి సౌకర్యం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాం. ఈ జిల్లాలో టమోటా మామిడి ఎక్కువ. ప్రాసెసింగ్ కౌల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి. హార్టికల్చర్ అబ్బుగా చేయడానికి మీ సూచనలు సలహాలు సహకారం కోరుతున్నాను. లోకేష్ బాబు నేతృత్వంలో విద్య ఐటీ భూ రంగాల అభివృద్ధి చెందడంతో పాటు రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లా యమ్ ఆర్ పి యస్ యస్ ఆధ్వర్యంలో నూతన కమిటీ నాయకులను ఎన్నిక

జనసముద్రం న్యూస్ నవంబర్ 02 (పామిడి )అనంతపురం జిల్లా, యమ్ ఆర్ పి యస్ యస్ ఆధ్వర్యంలో శనివారం రోజున నూతన కమిటీ ఎన్నిక సమావేశం నగరం లోని ఎన్జీవో హెూమ్ లో నూతన కమిటీ ఎన్నిక నాయకులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమనికి హాజరైన ముఖ్య నాయకులు ఆంధ్రప్రదేశ్ యమ్ ఆర్ పి యస్ యస్ వ్యవస్థాపిక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టి యమ్ రమేష్ మాదిగ, ఈ కార్యక్రమం నికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో అనంతపురం జిల్లా నూతన యమ్ ఆర్ పి యస్ యస్ జిల్లా నాయకులు ఎన్నుకోవడం జరిగింది. పామిడి మండలం,జి. కొట్టాల గ్రామనికి చెందిన దళిత నాయకులు, జిల్లా అధ్యక్షుడు చలపతి,జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్న, జిల్లా యువసేన అధ్యక్షుడు అరవింద్, జిల్లా కో ఆర్డినేటర్ వెంకటేష్, జిల్లా కార్యదర్శి శంకర్,జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ, జిల్లా జనరల్ సెక్రటరీ సురేష్, జిల్లా జనరల్ కార్యదర్శి లక్ష్మన్న, జిల్లా కోశాధికారి ఓబిలేష్, జిల్లా యువసేన వర్కింగ్ సెక్రటరీ జనార్ధన్,



జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎస్. దస్తగిరి,జిల్లా గౌరవ సలహాదారుడు తిరుమలేష్, మధు వీరిని యమ్ ఆర్ పి యస్ యస్ నాయకులు గా ఎన్నుకోవడం జరిగింది.



## కొరణాల శ్రీనివాస్ శ్రీమతి అరుణ దంపతులు స్వాములు కి అన్నదానం.



జనసముద్రం న్యూస్: బిక్కవోలు,నవంబర్:03 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 9వ రోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక ఆది వారం సందర్భంగా కొరణాల శ్రీనివాస్ శ్రీమతి అరుణ దంపతులు భిక్ష ఏర్పాటు చేశారు. అని ఈ అన్న దానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు మరియు శ్రీనివాస్ కుటుంభం మరియు ఆయన బంధువులు,మిత్రులు పాల్గొ న్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు...





## చిన్నవెంకన్న శ్రీవారి సేవలో ఎండోమెంట్ ట్రిబ్యునల్ జడ్జి హరినాథ్ గుప్తా దంపతులు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) ద్వార కాతిరు మల, నవంబర్ 3:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాలయాల్లో ఎంతోప్రసిద్ధిగాంచినప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవెంకటేశ్వరస్వామివారిని, సతి సమేతంగా దర్శించుకున్న ఎండోమెంట్స్ ట్రిబినల్ జడ్జి హరినాథ్ గుప్తా ముందుగా ఆలయంలోకి విచ్చేసినఎండోమెంట్స్ ట్రిబినల్ జడ్జి హరినాథ్ గుప్తా దంపతులకు, ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో వేద పండితులు చేత వేద మంత్రోచ్ఛాలన నడుమ మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు అందరి చేత వేద ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి తీర్ధ ప్రసాదాలను అందించి అనంతరం ఆలయ సూపర్నెంట్ గోవాడ.సుబ్రహ్మణ్యం స్వామి వారి మేమంటోని బహుకరించారు.



## దుర్గెంపూడి వారి పుష్పాలంకరణ మహొత్సవానికి హాజరైన యాగంటి

జనసముద్రం న్యూస్, నవంబర్ 3 ,మాచర్ల మండలం, పలనాడు జిల్లా.

మాచర్ల మండలం జమ్మలమడక గ్రామానికి చెందిన దుర్గెంపూడి వెంకట రామిరెడ్డి కూతురు పుష్పాలంకరణ మహొత్సవ కార్యక్రమానికి మాచర్ల టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మద్దిరేవుల హరిజనవాడ లో మెడికల్ క్యాంప్

లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 3 మండలం లోని మద్దిరేవుల బిల్డింగ్ హరిజనవాడ నందు ఆదివారం సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, సూచన మేరకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడమైనది. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలు తున్నందున ఇటీవల కురిగిన వర్షాలకు జ్వరాలు వస్తున్నందున గ్రామంలోని రోగులకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భ ముగా దేవలంపల్లి పీ హెచ్ సీ సీఈఓ దీప్తి మాట్లాడుతూ ప్రజలు పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని, ఈరోజు నీరు ఆ రోజే ఉపయోగించాలని ప్రజలకు తెలియ చేసారు .వ్యక్తిగత పరిశుభ్రత పై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామస్థులకు బి పి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఎప్పటి కప్పుడు గ్రామంలో, పారిశుధ్య చర్యలు చేపట్టు తున్నట్లు, అవసరమైనచోట బ్లీచింగ్ చల్లిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవలంపల్లె వైద్య బృందం సచివాలయం ఏ ఎన్ ఎం విజయ కుమారి ఆశా కళావతి, పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## కుర్మేడు గ్రామంలో శివమాలధరణ వేసుకున్న యువకులు

నవంబర్ 3 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు గ్రామనికి చెందిన యువకులు ఆదివారం రోజు గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో గురుస్వామి ఉప్పు కోటేష్ ఆధ్వర్యంలో శివ స్వాములకు మాలాధారణ వేశారు. ఈ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ యువకులు గత కొన్ని సంవత్సరాలుగా శివమాల వేయడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా మాల తీసుకున్నా వారు 41 రోజులు ఎంతో నియమ నిష్ఠలతో ఉండాలని అన్నారు. ఈ శివ మాలధారణ వేసుకున్న స్వాములలో గురు స్వాములు శేషాద్రి,అలవాల శ్రీకాంత్,యశ్వంత్, కుమార్, మహేష్,కుంభం మహేష్ అనిల్, కానుగుల ఆనంద్, వాకిటి సైదులు, సత్యనారాయణ, గజ్జ వెంకటేష్ ఆకాష్ స్వాములు శివాలయంలో శివునికి అభిషేకంలో పాల్గొన్నారు.



## దేవలమ్మ నాగారం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చౌటుప్పల్ జన సముద్రం న్యూస్ నవంబర్ 3చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సిఫారసుతో దేవలమ్మ నాగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు గట్టు వెంకటేష్ రూ.12,000 బొమ్మ గీత లకు రూ.12000 వేల చొప్పున చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కసుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా ప్రచారం,చేయాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వడ్డపెల్లి బుచ్చయ్య కొండ గణేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి పందుల నగేష్ గౌడ్, కోశాధికారి బొమ్మ తిరుమలేష్,పార్టీ సీనియర్ నాయకులు ఆదిమూలం లింగయ్య, దోనూరు వెంకట్రామి రెడ్డి, చిమర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణం తప్పక చేపడతాం : ఎమ్మెల్యే జూల కంటి

జనసముద్రం న్యూస్ నవంబర్ 3 పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, నాగార్జునసాగర్. ప్రముఖ పర్యాటక ప్రాంతమైన నాగార్జునసాగర్ లో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పట్టణంలోని నెహ్రూనగర్ టిడిపి ఆఫీసులో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. సాగర్లో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి భూ సేకరణను ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిందని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి తెలియజేశారు.



## ప్రభుత్వ గ్రామపంచాయతీ కార్యాలయం ముఖ్యమంత్రి ఫోటో

(జనసముద్రం న్యూస్ కరీంనగర్

నవంబర్ 3) ఆదివారం రోజు చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యలయంలో తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి ఫోటో పెట్టలాని ఆదేశానుసారం నవాబుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో పెట్టడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి సంపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, బీసీ సెల్ గ్రామ అధ్యక్షుడు పిల్లి కొమురయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బోయిని ఆది మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు ఠాగూర్ జితేందర్ సింగ్, కంది వేణు,తదితరులు పాల్గొన్నారు.



## నిలిమ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు

### - గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నీలిమ (జోడిమెట్ల) ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.వైద్యులే మన గ్రామానికి విచ్చేసి చికిత్య అందిస్తామంటే అంతకంటే మంచిది ఏముంటదని ప్రతి ఒక్కరు ఉచిత చికిత్స చేపించుకోవాలని అన్నారు.వైద్యులు సూచన మేరకు తప్పకుండా పాటించి మందులు వాడితే వ్యాధి నయం అవుతుందని అన్నారు.ఉచితంగా పరీక్షలు నిర్వహించిన శిబిరంలో పాల్గొన్న 400 పైగా వైద్యం చేసుకున్న ప్రతి ఒక్కరికి టెస్టులు నిర్వహించి మరియు మందులు ఉచితంగా అందజేశారు.నీలిమ హాస్పిటల్ యాజమాన్యం వారు ఈయొక్క క్యాంపులో డిస్కౌంట్ కార్డుని అందజేశారు.ఈ కార్డు ద్వారా ఆస్పత్రిలో నీ అన్ని రకాల సదుపాయాలకు 50 శాతం డిస్కౌంట్ వర్తిస్తుంది.ఈ కార్యక్రమంలో జక్కినగేష్,సిఓఓ నీలిమ,ఎడ్ల భరత్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు తెల్చూరి వీర మల్లయ్య,కొమ్ము మల్లేష్,వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలోని మూసీ ప్రాంత ప్రక్షాళన పై చర్యలేవి....?

### - సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని మేనేజర్ మండలాల్లో ప్రవహిస్తున్న మూసీ ప్రక్షాళనకు,కాలుష్య నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నారో..? ఎన్ని నిధులు కేటాయించారు.బహిరంగంగా తెలియజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం సిపిఎం బీబీనగర్ మండల 8వ మహాసభ దేవేందర్ రెడ్డి,యాదమ్మ అధ్యక్షతన షాదిఖానా బీబీనగర్ పట్టణంలో నిర్వహించగా ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ మూసీ సుందరీకరణ, ప్రక్షాళన గురించి మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతం గురించి ఇప్పటివరకు ఒక్క మాట కూడా చెప్పలేదని అన్నారు.ఈ ప్రాంతంలో మూసీ జల కాలుష్యంతో పండిన పంటలు,మరియు మత్స్య సంపద ఇతర పంటలన్నీ కూడా విషయంగా మారుతున్నాయని ఈ ప్రాంత ప్రజలంతా అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు.గత పాలకులు మూసీ ప్రక్షాళన చేపడుతామని మాటలు చెప్పారు,తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయలేదని విమర్శించారు.ఇప్పటికైనా ఈ ప్రభుత్వం జిల్లాలో మూసీ ప్రాంతంలో ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని,వ్యర్థాలను మూసీలో కల్వకుంట తగు చర్యలు తీసుకోవాలని,మూసీ ప్రాంత గ్రామాలలో ఆరోగ్య సమస్యలపై ఇంటింటి సర్వేలు చేపట్టాలని,మూసీ ప్రాంతాన్ని స్పెషల్ జోన్ గా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.మూసీ జలకు ప్రత్యమ్నయంగా గోదావరి జలాలు అందించాలంటే బస్వాపురం రిజర్వాయర్ పనులకు వెనువెంటనే నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలు అందించాలని కోరారు.బీబీనగర్ పారిశ్రామిక ప్రాంతం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని ఒక దిక్కు పరిశ్రమల కాలుష్యము మరోవైపు పౌల్ట్రీపు పరిశ్రమల విష కాలుష్యము,మూసీ కాలుష్యము వీటితో ఈ ప్రాంత ప్రజల జీవన పరిస్థితులు దెబ్బతింటున్నాయని అన్నారు.వీటి నివారణ కోసం ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అత్యంత కీలకంగా ఉన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలను ఆరోగ్యాలను కాపాడే ఎయిమ్స్ హాస్పిటల్ ను అన్ని విధాలుగా అన్ని రకాలుగా వైద్యం అందించాలంటే సరైన నిధులు కేటాయించాలని అన్ని రకాల వైద్యం అందించే విధంగా కేంద్ర ప్రభుత్వము తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రానున్న కాలంలో ఎర్రజెండా నాయకత్వంలో పేదల ఇండ్ల స్థలాల కోసం ఇండ్ల కోసం,రేషన్ కార్డుల కోసం,పెన్షన్స్ కోసం,స్థానిక పరిశ్రమలలో స్థానికుల ఉద్యోగాల కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని ఆ ఉద్యమాలలో ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇంకా ఈ మహాసభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పాల్గొని మాట్లాడగా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి,బాలబోయిన జంగయ్య,ఈశ్వర్ నాయకులు వవల్దాసు సతీష్,మాదారం శివకుమార్, మేకల బాబు,జక్కి చిన్నమల్లెషం,మంద కిరణ్,ఓవల్దాస్ సతీష్,ఓవల్దాస్ శ్రావణ్ పాల్గొన్నారు. మహాసభల ప్రారంభానికి ముందుగా సిపిఎం సీనియర్ నాయకులు రేసు రామచంద్రారెడ్డి జెండాను ఆవిష్కరించగా,సిపిఎం అఖిలభారత కార్యదర్శితో పాటు ఈ మధ్యకాలంలో అమరులైన వారందరికీ సిపిఎం నాయకులు మద్దూరు ఐలయ్య సంతాపం తీర్మానం ప్రవేశపెట్టారు.



## నూతన కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలసిన ఎంపి చామల

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ హనుమంతరావుని కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి,జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు వాటి వివరాలు పనితీరు గురించి చర్చించిన భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి.

## స.హ. చట్టం ద్వారా సమాచారం కోరితే తప్పుడు పిటిషన్ల ద్వారా సమాచారాన్ని పొందేందుకు ప్రయత్నిస్తారు అంటూ చట్టాన్ని, దరఖాస్తుదారులను అవమానిస్తున్న

### పెద్దపల్లి జిల్లా గనులు భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. శ్రీనివాస్

జన సముద్రం న్యూస్ : నవంబర్ 3 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన సవ చట్టం కార్యకర్త సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ: 31 సెప్టెంబర్ 2024 రోజున పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని జిల్లా గనులు, భూగర్భ శాఖ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 ద్వారా పలు అంశాలతో కూడిన ఆర్.టి.ఐ దరఖాస్తు చేశారు. కానీ పౌర సమాచార అధికారి జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి పి శ్రీనివాస్ మాత్రం బొబ్బిలి సత్యనారాయణ కోరిన సమాచారం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలకు ఆదాయం రాష్ట్ర నికర ఆదాయానికి సంబంధించినవి అని 7000 కోట్ల ఆదాయంతో ముడిపడి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలు దృష్ట్యా కోరిన సమాచారం సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 11, 8(ఎ) (డి) (ఈ) (జి) (జె) ఇవ్వడం సాధ్యం కాదని బొబ్బిలి సత్యనారాయణకు లేఖ ద్వారా తెలిపారు. అంతేకాకుండా అట్టి లేఖలో సమాచార హక్కు చట్టం 2005 ను చులకన చేస్తూ ఆర్టిఐ దరఖాస్తుదారుడిని అవమానించేలాగా సమాచారం కోరే దరఖాస్తుదారులు ఇతర వ్యక్తుల ద్వారా తప్పుడు పిటిషన్లు దరఖాస్తులు ఇవ్వడం ద్వారా ఇతరులకు సంబంధించిన సమాచారాన్ని పొందేందుకు ప్రయత్నిస్తారని లేఖలో తెలిపారు. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ తాను కోరిన అంశాలలో అంత జాగ్రత్తగా ఉన్న అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్, వారు పని చేస్తున్న జిల్లా గనులు భూగర్భ శాఖ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 4(1)బి ప్రకారం కార్యాలయం యొక్క 17 అంశాల స్వచ్ఛంద సమాచారం కార్యాలయంలో ఎక్కడ అందుబాటులో లేదు మరి ఎందుకు? కార్యాలయంలో జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంచలేదు. దరఖాస్తుదారులు కోరిన సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ ప్రభుత్వ కార్యాలయం యొక్క కార్యకలాపాల 17 అంశాల సమాచారం కార్యాలయంలో అందుబాటులో ఉంచాలి కదా? ప్రభుత్వ అధికారులు ఈ ప్రజాస్వామ్యంలో ఎప్పుడైనా పారదర్శకంగా, జవాబుదారీతనంగా ఉండాలి.కానీ వారికి నచ్చినట్టు చేయకూడదని ఒక ప్రకటంలో బొబ్బిలి సత్యనారాయణ తెలిపారు.



## పాఠశాలల పర్యవేక్షణలో జమ్మికుంట ఇన్ చార్జీ ఎంఈఓ

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 3 నవంబర్

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల జమ్మికుంట మండలంలో శనివారం రోజున ఇన్ చార్జీ మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి హేమలత మేడం పలు పాఠశాలలను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం ఎంఈఓ లు రోజుకు రెండు పాఠశాలలు తనిఖీ- పర్యవేక్షణలు చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. తనిఖీలో భాగంగా బాలుర ప్రాథమిక పాఠశాల (బి.పి.ఎస్) జమ్మికుంట పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ, నడవడితో మెలగాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమయపాలన, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, విద్యార్థుల హాజరు రిజిస్టర్ ల తోపాటుగా పలు రికార్డులను పరిశీలన చేశారు. బోధనలో మెలకువలు పాటించాలని తగు సూచనలు చేశారు. ఆయా పాఠ శాలల ప్రధానో పాధ్యాయులు, జి. సుధాకర్, ఆర్.సరిత,వెంకన్న ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు. ఈ పర్యవేక్షణలో మండల విద్యాశాఖ అధికారిని హేమలత తో పాటు గా జిల్లా కో ఆర్డినేటర్ కిషన్ రావు, సిఆర్పిలు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే గారికి ఆహ్వాన పత్రికను అందించిన ఆలయ కమిటీ సభ్యులు.

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 3

ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని పద్మావతినగర్ కాలనిలో ఈనెల 12తేదీ నుండి 16తేదీ వరకు జరిగే శ్రీశ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ గారికి ఆహ్వాన పత్రికను అందించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ గారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేష్, ఉపాధ్యక్షులు తుమ్మనపల్లి లక్ష్మణ్, లింగాల రాములు, కోశాధికారి సుధాకర్ సభ్యులు తోట సత్యం రామ్ భీమన్న లింగాల లక్ష్మణ్ నడిమెట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి: ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం .శ్రీనివాస్ కుమార్.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 3 నవంబర్

డిగ్రీ పట్టబద్ర ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదుకు చివరి తేదీ 6 నవంబర్ 2024 అందుగ్గాను డిగ్రీ మెమో లేదా ప్రొవిజినల్ సర్టిఫికెట్, ఓటర్ ఐడి కార్డ్, పాస్పోర్ట్ ఫోటో, ఆధార్ కార్డ్, ఫోన్ నెంబర్,ఇమెయిల్ ఐడి, జతపరిచి ఫామ్ నెంబర్ 18 లో ఓటరు నమోదు చేసుకోగలరు. పట్టబద్రుల ఎమ్మెల్సీ నమోదు గాను 1 నవంబరు 2021 లోపు డిగ్రీ పూర్తి చేసిన వారందరూ అరువులు కనుక వెంటనే నమోదు చేసుకొగలరు. పట్టభద్రుల యొక్క వానిని ప్రభుత్వానికి వినిపించే విధంగా సరైన అభ్యర్థిని ఎన్నుకోడానికి అవకాశం కలుగుతుందని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ తెలిపారు. అందరూ ఓటు హక్కు నమోదు చేసుకొని సద్వినియోగపరుచుకోవాలని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త శ్రీనివాస కుమార్ సూచించారు.




## ప్రజా పాలనలో విద్యుత్ వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించాలి

### -మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపల్ పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యుత్ వినయోగదారులకు సంతృప్తికర సేవలను అందించేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు.వినియోగదారుడు విద్యుత్ సంస్థపై ఆధారపడ లేదని,విద్యుత్ ఉద్యోగులే వినియోగదారులపై ఆధారపడ్డామనే విషయం దృష్టిలో పెట్టుకొని వివిధ సేవల కోసం తమ వద్దకు వచ్చే వినియోగదారులతో మర్యాద పూర్వకంగా మెలగాలని రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యుత్ వినియో గదారులు సంతృప్తి కారంగా ఉండేలా సిబ్బందికి,అధికారులకు ఆయన సూచించారు. విద్యుత్ కోతలపై ముందస్తు సమాచారం ఇవ్వాలని అధికారుల దృష్టికి తీసు కొచ్చారు. అలాగే భువనగిరి పట్టణంలోని ఆబాద్,ఇందిరానగర్, పోచమ్మవాడ,జంఖన్ గూడ,ఎల్బినగర్,బహార్ పేట,హౌసింగ్ బోర్డు కాలనీలో ఓల్టేజ్ లూప్ లైన్ కోసం అదనపు ట్రాన్స్ఫర్ లు ఏర్పాటు చేయాలని అలాగే పట్టణంలోని పహాడి నగర్ హై టెన్షన్ వైర్ పనులు మరియు పట్టణంలో ప్రధాన రహదారికి ఇరు వైపుల ఉన్న అసంతృప్తిగా ఉన్న టవర్స్ ప్రారంభించాలని విద్యుత్ అధికారులను బర్రె జహంగీర్ కోరారు.



## భారత్ మార్కెట్లోకి ఆడి క్యూ8 ఫేస్ లిఫ్ట్.. రూ.1.17 కోట్లకు లభ్యం..!

ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి ఇండియా.. దేశీయ మార్కెట్లో తన క్యూ8 ఫేస్ లిఫ్ట్ కారును ఆవిష్కరించింది. దీని ధర రూ.1.17 కోట్లు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. రూ.5 లక్షలు చెల్లించి కారు బుక్ చేసుకోవచ్చు. న్యూ ఎయిర్ ఇన్‌టేక్స్ అండ్ ఒక్టాగోనల్ ఇన్‌సర్ట్స్ కోసం రీషేప్డ్ ఫ్రంట్ గ్రిల్లె అండ్ బంపర్ జత చేశారు. రేర్ ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్‌లో స్వల్ప మార్పులు చేశారు. లేసర్ అసిస్టెన్స్‌తో హెచ్డీ మ్యాట్రిక్స్ ఎల్ఈడీ హెడ్ లైట్స్ తో 2024 ఆడి క్యూ8 కారు వస్తోంది. ఇంటీరియర్ కలర్ ఆప్షన్లతోపాటు స్వల్పంగా విభిన్నంగా డిజైన్ సీట్లు అమర్చారు. ఎయిట్ ఎక్స్‌టీరియర్ కలర్ ఆప్షన్లు, నాలుగు ఇంటీరియర్ ట్రిమ్ కలర్ ఆప్షన్లలో ఆడి క్యూ8 ఫేస్ లిఫ్ట్ కారు వస్తున్నది. ఆడి క్యూ8 ఫేస్ లిఫ్ట్ కారు 3.0 లీటర్లు, వీ6 టర్బో పెట్రోల్ మోటార్ తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 340 బీహెచ్పీ, 500 ఎన్ఎం టార్క్ వెలువరించడంతోపాటు 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ కలిగి ఉంటుంది. 48వీ మైల్డ్ హైబ్రీడ్ సిస్టమ్ కూడా అందుబాటులో ఉంది. బీఎండబ్ల్యూ ఎక్స్5, మెర్సిడెజ్ బెంజ్ జీఎల్ఈ మోడల్ కార్లకు గట్టి పోటీ ఇవ్వనున్నది.

## భారత్ మార్కెట్లో వచ్చే నెలలో టెక్నో స్పార్క్ గో1..




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో తన టెక్నో స్పార్క్ గో1 ఫోన్ ను త్వరలో భారత్ మార్కెట్లో ఆవిస్కరించనున్నది. ఇటీవలే గ్లోబల్ మార్కెట్లలోకి ఎంటరైన టెక్నో స్పార్క్ గో 1 ఫోన్ 13 మెగా పిక్సెల్ రేర్ కెమెరా సెన్సర్, డీటీఎస్ సౌండ్ బ్యాక్డ్ డ్యుయల్ స్పీకర్లు కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 గో ఎడిషన్ ఓఎస్ వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్.టెక్నో స్పార్క్ గో1 ఫోన్ రూ.9000 లోపు ధరకే అందుబాటులో ఉంటుందని తెలుస్తోంది. గ్లిట్టరీ వైట్, స్టార్ రైల్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో వస్తుంది. గ్లోబల్ మార్కెట్లలో నాలుగు ర్యామ్ అండ్ స్టోరేజీ ఆప్షన్లు -3జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ, 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ, 3 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్లలో లభిస్తుంది. వర్చువల్‌గా 4 జీబీ ర్యామ్ వరకూ పెంచుకోవచ్చు. టెక్నో స్పార్క్ గో 1 ఫోన్ గ్లోబల్ వేరియంట్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీం (720ఐ1600 పిక్సెల్స్) స్క్రీన్ ఉంటది. ఫ్రంట్ కెమెరా సెన్సర్ కోసం హెూల్ పంచ్ కటౌట్ ఉంటది. యూనిసోక్ టీ615 ప్రాసెసర్ తో పని చేస్తుంది. టక్నో స్పార్క్ గో 1 ఫోన్ 13-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా సెన్సర్, డ్యుయల్ రేర్ ఫ్లాష్ యూనిట్స్, సెల్ఫీలూ వీడియోకాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ కెమెరా కలిగి ఉంటాయి. డీటీఎస్ సౌండ్ బ్యాక్డ్ డ్యుయల్ స్పీకర్లు పని చేస్తాయి. నోటిఫికేషన్లను తెలిపేందుకు డైనమిక్ పోర్ట్ ఫీచర్ ఉంటుందని తెలుస్తోంది. బయోమెట్రిక్ అథంటికేషన్ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉండొచ్చునని భావిస్తున్నారు.




## ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ దావా..?

న్యూఢిల్లీ: దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ గుర్రుమన్నది. వాణిజ్య రహస్యాలు బహిర్గతం చేసినందుకుగాను ఇన్ఫోసిస్‌పై అమెరికా ఫెడరల్ కోర్టులో కాగ్నిజెంట్ దావా దాఖలు చేసింది. వాణిజ్య రహస్యాలతోపాటు హెల్త్‌కేర్ ఇన్సూరెన్స్ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి కీలక అంశాలు బయటకు పొక్కడాన్ని కాగ్నిజెంట్ అభ్యంతరాలు వ్యక్తంచేసింది. కాగ్నిజెంట్ ఆరోపణలను ఇన్ఫోసిస్ కొట్టిపారేసింది. ఈ విషయంపై కోర్టులో తాడోపేడో తెల్చుకుంటామని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

# కార్ల ధరపై భారీ డిస్కౌంట్లు




న్యూఢిల్లీ: కార్ల రిటైల్ మార్కెట్లో డిస్కౌంట్ల పండగ నడుస్తోంది. మునుపెన్నడూ లేనంతగా కార్లపై తగ్గింపు ఉండడం గమనార్హం. 2023 ఆగస్ట్‌తో పోలిస్తే డిస్కౌంట్లు రెండింతలు అయ్యాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. డిసెంబర్ వరకు ఈ తగ్గింపులు కొనసాగే అవకాశం ఉందని అంటున్నాయి. విక్రయాలు మందగించడంతో కంపెనీలు, డీలర్‌షిప్ కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోయాయి. వీటిని క్లియర్ చేసుకోవడంలో భాగంగా కంపెనీలు, డీలర్లు డిస్కౌంట్ల బాట పట్టారు. మార్కెట్ లీడర్ మారుతీ సుజుకీ మొదలుకుని హ్యుండై, టాటా మోటార్స్, స్కోడా, హెూండా డిస్కౌంట్ల పోటీలో నిలిచాయి.నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్, అదనపు ప్రయోజనాలను కల్పిస్తున్నాయి. పాపులర్ మోడళ్లకూ వీటిని వర్తింపజేస్తుండడం విశేషం. ఆఫర్స్, ప్రయోజనాలు మారుతీ సుజుకీ బ్రెజ్జా రూ.25,000, గ్రాండ్ విటారాపై రూ.1,28,000 వరకు అందిస్తోంది. హ్యుండై ఎక్స్‌టర్‌పై రూ.40,000, ఆల్కజార్‌పై రూ.90,000 వరకు, టాటా మోటార్స్ నెక్సన్ రూ.16,000%-%1,00,000, హ్యారియర్‌పై రూ.1,20,000 వరకు ఆఫర్ చేస్తున్నాయి. హెూండా ఎలివేట్‌పై రూ.80,000 వరకు ఆఫర్స్, ప్రయోజనాలు ఉన్నాయి.

**భారీగా కార్ల నిల్వలు..**

2019-20 తర్వాత అధిక డిస్కౌంట్లు ప్రస్తుతం ఉన్నాయని పరిశ్రమ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు. భారత్ స్టేజ్%-%6 ఉద్గార ప్రమాణాలు 2020 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో నిల్వలను క్లియర్ చేసుకోవడానికి 2019%-%20లో మార్కెట్లో డిస్కౌంట్ల జోరు కొనసాగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో కార్ల నిల్వలు సుమారు 3,00,000 యూనిట్ల స్థాయిలో నమోదయ్యాయి. 30 రోజుల డిమాండ్‌కు ఇవి సరిపోతాయి. అయితే అమ్మకాలు మందగించడంతో కొద్దిరోజుల్లోనే నిల్వలకు మరో 1,00,000 యూనిట్లు తోడయ్యాయి. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో కార్ల తయారీ కంపెనీలు, డీలర్లు డిస్కౌంట్లకు తెరలేపారు. 2019-20 స్థాయిలో తగ్గింపులు ఉన్నాయని పరిశ్రమ చెబుతోంది. 2023-24లో దేశవ్యాప్తంగా ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు అత్యధిక స్థాయిలో 42.3 లక్షల యూనిట్లు నమోదయ్యాయి. సెమికండక్టర్ల కొరత ప్రభావం తగ్గడం, డిమాండ్ కొనసాగడం ఈ జోరుకు కారణమైంది. మూడేళ్లు పరుగుపెట్టిన ప్యాసింజర్ వెహికిల్స్ పరిశ్రమ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విక్రయాలు మందగించడం ప్రారంభమైంది.

## ప్రజలపై ట్యాక్స్ పిడుగు.. భారీగా పెరిగిన వెహికల్స్ ధరలు



కార్లు, బైకుల ధరలను అప్పుడప్పుడు తయారీ సంస్థలే పెంచుతూ ఉంటాయి. కానీ ఇప్పుడు పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వమే వెహికల్ ట్యాక్స్ పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో అక్కడి వాహనాల ధరలు మరింత పెరుగుతాయి. పంజాబ్ ప్రభుత్వం ప్యాసింజర్ వాహనాలు, టూ వీలర్స్ మీద మోటార్ వెహికల్ ట్యాక్స్‌ను 05 నుంచి 1 శాతానికి పెంచింది. త్వరలో పండుగ సీజన్.. ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వాహన అమ్మకాలపైన ప్రభావం చూపే అవకాశం ఉంది.పంజాబ్ రవాణాశాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. రూ. 15 లక్షల విలువైన ప్యాసింజర్ వాహనాలపైన ట్యాక్స్ 9 నుంచి 9.5 శాతానికి పెంచింది. దీంతో వాహనాలపై చెల్లించాల్సిన పన్ను రూ. 7000 నుంచి రూ. 20వేలకు పెరిగింది. అదే సమయంలో రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షల విలువైన వాహనాలపైన ట్యాక్స్ 11 శాతం నుంచి 12 శాతానికి పెరిగింది. రూ. 25 లక్షల కంటే ఎక్కువ విలువైన వాహనాలపైన ట్యాక్స్ 13 శాతంగా ఉంది. ఇక ద్విచక్ర వాహనాల విషయానికి వస్తే.. రూ. 1 లక్ష కంటే తక్కువ ఖరీదైన ద్విచక్ర వాహనాల మీద ట్యాక్స్ 7 శాతం నుంచి రూ. 7.5 శాతానికి పెరిగింది. అలాగే రూ. 1 లక్ష నుంచి రూ. 2 లక్షల ఖరీదైన వాహనాలపైన ట్యాక్స్ 10 శాతంగా ఉంది. రూ. 2 లక్షల కంటే ఎక్కువ ఖరీదైన టూ వీలర్స్ మీద ప్రభుత్వం ట్యాక్స్‌ను 11 శాతానికి చేర్చింది. పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం వాహనాలపైన పెంచిన ట్యాక్స్.. తక్షణమే అమలులోకి వస్తుంది. దీంతో కార్లు, బైకుల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ట్యాక్స్ పెరుగుదల అమ్మకాలపైన ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయం త్వరలోనే తెలుస్తుంది.

## టెస్లాకు షాక్.. రాజీనామా ప్రకటించిన కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీలా వెంకటరత్నం..!



గ్లోబల్ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ 'టెస్లా'లో వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న భారత సంతతి అమెరికన్ శ్రీలా వెంకటరత్నం కంపెనీ నుంచి వైదొలిగారు. 2013 నుంచి సంస్థలో పలు హెూదాల్లో సేవలందించారు. సుదీర్ఘ విరామం తర్వాత టెస్లా కంపెనీ నుంచి నిష్క్రమిస్తున్నట్లు తెలిపారు. కుటుంబంతోనూ, స్నేహితులతో సరదా గడిపేందుకు మాత్రమే తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఆమె తన రాజీనామా లేఖను లింక్డిన్ లో పోస్ట్ చేశారు. 2013లో టెస్లాలో శ్రీలా వెంకటరత్నం చేశారు. తొలుత ఫైనాన్స్ ఆపరేషన్స్ డైరెక్టర్ గా కెరీర్ ప్రారంభించి.. తదుపరి సీనియర్ డైరెక్టర్ హెూదా పొందారు. 2019 నుంచి 2024 వరకూ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ గా ఉన్నారు. గత 11 ఏండ్లలో టెస్లాలో పలు హెూదాల్లో సేవలందించారు. కొంత కాలం విరామం తీసుకున్న తర్వాత కొత్త అవకాశాల కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. శ్రీలా వెంకటరత్నం చేరిన తర్వాతే టెస్లా 700 బిలియన్ డాలర్ల సంస్థగా అవతరించింది. తన ప్రయాణంలో ఎన్నో విజయాలు సాధించానని తెలిపారు. తన సహచర ఉద్యోగుల సహకారాన్ని తానెప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ లో ముగ్గురు ఎగ్జిక్యూటివ్ లు టెస్లాకు గుడ్ బై చెప్పారు. తాజాగా కంపెనీలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీలా వెంకటరత్నం రాజీనామా చేశారు. ఇప్పటి వరకూ కంపెనీలో ఉన్న వైస్ ప్రెసిడెంట్లుగా ఉన్న ఇద్దరిలో శ్రీలా వెంకటరత్నం ఒకరు.



## టూవీలర్స్ మార్కెట్లో ముున్ముందు స్కూటర్లదే హవా.. తేల్చేసిన టీవీఎస్ మోటార్ సీఈఓ రాధాకృష్ణన్

ద్విచక్ర వాహనాల మార్కెట్లో సుమారు 40 శాతం వాటా స్కూటర్ సెగ్మెంట్ సొంతం చేసుకుంటుందని టీవీఎస్ మోటార్ కంపెనీ అంచనా వేసింది. ఇటీవల న్యూ జ్యూపిటర్ 110 స్కూటర్ ఆవిష్కరణ సందర్భంగా కంపెనీ సీఈఓ కేఎన్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ మొత్తం స్కూటర్ల విక్రయాల వృద్ధిరేటు 8 నుంచి 12 శాతానికి పెరిగిందన్నారు. ప్రస్తుతం స్కూటర్ల క్యాటగిరీ సుమారు 32 శాతం పెరుగుతుందన్నారు రాధాకృష్ణన్. స్కూటర్ల మార్కెట్ గణనీయంగా విస్తరిస్తుందని నమ్ముతున్నట్లు తెలిపారు. మున్ముందు 40 శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంటుందన్నారు. పట్టణ, పల్లె ప్రాంతాల్లోనూ స్కూటర్ సెగ్మెంట్ వృద్ధి ఉంటుందని చెప్పారు. ఫెస్టివ్ సీజన్ కొనుగోళ్లు చాలా బాగున్నాయన్నారు రాధాకృష్ణన్. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పండుగల సీజన్ లో వృద్ధిరేటు సుమారు 12.5 శాతం ఉంటుందని అంచనా వేశారు. టీవీఎస్ మోటార్ కంపెనీ విడుదల చేసిన న్యూ జ్యూపిటర్ 110 స్కూటర్ 73,700 (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది.

## దేశంలో నకిలీ నోట్ల హల్‌చల్.. ఆరేండ్లలో 15 లక్షల నోట్లు సీజ్



హైదరాబాద్: దేశంలో పెద్దనోట్లు రద్దుచేసి ఎనిమిదేండ్లు పూర్తైనప్పటికీ ఇంకా నకిలీ నోట్లు చలమణి అవుతూనే ఉన్నాయి. రిజర్వు బ్యాంకు నివేదిక ఆధారంగా కేంద్ర సర్కార్ పార్లమెంట్‌కు తాజాగా చెప్పిన సమాధానం ప్రకారం.. నకిలీ నోట్లు వినియోగం అంతకంతకు పెరిగినట్టు వెల్లడించింది. గడిచిన ఆరేండ్ల నివేదికను పరిశీలిస్తే ప్రతిఏటా రూ.2 లక్షలకుపైగా నకిలీ నోట్లు సీజ్ అవుతూనే ఉన్నాయి. 2018-19 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.3.17 లక్షల విలువైన నకిలీ కరెన్సీని సీజ్ చేశారు. నిరుడు మాత్రం కాస్త తగ్గి రూ.2.22 లక్షలు సీజ్ చేసినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. నల్లధనం, నకిలీ నోట్లను నిర్మూలించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు అప్పట్లో చెప్పారు. కానీ, నల్లధనం అటుంచి..నకిలీ నోట్లు మాత్రం ఇప్పటికీ చలామణి అవుతునూ ఉన్నాయి. మరోవైపు, నోట్ల రద్దు తర్వాత కేవలం రూ.8.50 కోట్ల విలువైన నకిలీ కరెన్సీని పట్టుకొని 39 కేసులు నమోదుచేసినట్టు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. అయితే, 2020లో రూ.92 కోట్ల విలువైన 8,34,947 నోట్లను స్వాధీనం చేసుకున్నట్టు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. అంతకుముందు 2019లో రూ.25 కోట్ల విలువైన 2,87,404 నోట్ల సీజ్‌చేసింది. మరోవైపు, 2018-19లో రూ.3,17,384 విలువైన నకిలీ కరెన్సీలను సీజ్ చేసిన దర్యాప్తు సంస్థలు..ఆ తర్వాత 2019-20లో రూ.2,96,695, 2020-21లో రూ.2,08, 625, 2021-22లో రూ.2,30,971, 2021-22లో రూ.2,25,759, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.2,22,639 నకిలీ కరెన్సీని సీజ్‌చేసినట్టు తాజాగా వెల్లడించారు. నకిలీ కరెన్సీలో 1, 2, 5, 10, 20, 50, 100, 200, 500 (కొత్త, పాత సిరీస్ నోట్లు) 1000, 2000 నోట్లు ఉన్నాయి.

## వార్ 2 సెట్ లో అడుగుపెట్టిన ఎన్టీఆర్!!



దేవర సినిమాతో తెలుగు సినీ ప్రేక్షకులను అలరించిన జూనియర్ ఎన్టీఆర్, తన తదుపరి ప్రాజెక్ట్‌గా బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ఫ్రాంచైజీ 'వార్' సిరీస్‌లోని రెండవ భాగం 'వార్ 2'లో నటిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ ఎన్టీఆర్ మరియు బాలీవుడ్ యాక్షన్ హీరో హృతిక్ రోషన్ కలిసి నటిస్తున్నఈ చిత్రం ప్రస్తుతం చర్చలు రేపుతోంది. ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి, ముఖ్యంగా ఈ ఇద్దరు నటుల కలయికను చూస్తుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది.

తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలిసి ఒక క్రేజీ డ్యాన్స్ నంబర్ చేయబోతున్నారు. ఈ ప్రత్యేక డ్యాన్స్ కోసం ప్రత్యేకంగా సెట్స్ ఏర్పాటు చేసి, షూటింగ్ జరుపుతున్నారు. ఈ నృత్యాన్ని ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ వైభవ్ మీర్చంట్ రూపొందిస్తున్నారు, ఇది సినిమా యొక్క ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. 'వార్ 2' సినిమాకు సంబంధించిన నటీనటుల జాబితాలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మరియు కియారా అద్వాని ఉన్నాయి, మరి ఈ చిత్రాన్ని అయ్యాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. దీనిని యాష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తోంది, ఇది సినిమాకు మరింత పటిష్టతను ఇచ్చింది. ఈ చిత్రం ప్రత్యేకంగా ఎందుకు ఉందంటే, పాన్ ఇండియా స్టార్‌ల కాంబినేషన్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రసిద్ధి చెందిన 'వార్' ఫ్రాంచైజీ, మరియు ప్రత్యేకమైన కథ ఆసక్తిని కలిగిస్తున్నాయి. అందువల్ల, 'వార్ 2' తెలుగు మరియు హిందీ సినిమా ప్రేక్షకులకు మరింత వినోదాన్ని అందించనుంది. ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలయిక, క్రేజీ డ్యాన్స్ నంబర్, యాక్షన్ సీన్స్ ఇవన్నీ కలిసి ఈ సినిమాను బ్లాక్‌బస్టర్‌గా మార్చుతాయని అంచనా వేయవచ్చు.



## ఆ క్రెడిట్ అంతా హీరోలకేనా.. హీరోయిన్లకు ఇవ్వరా: మాళవిక మోహన్

కోలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు సినిమా పరిశ్రమలో హీరోల ఆదిపత్యమే ఎక్కువగా ఉంటుందని చాలామంది హీరోయిన్‌లు లేవనెత్తారు. తాజాగా నటి మాళవిక మోహన్ ఇదే గోడును వ్యక్తం చేశారు. ఈ కేరళ బ్యూటీ కోలీవుడ్‌లో పేట చిత్రం ద్వారా అక్కడ ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రజనీకాంత్ హీరోగా నటించిన ఆ చిత్రంలో శశికుమార్‌కు భార్యగా నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తరువాత ఈమెకు నటుడు విజయ్ హీరోగా నటించిన 'మాస్టర్' చిత్రంలో కథానాయకిగా నటించే అవకాశం వరించింది. అందులో ఈమె పాత్ర పరిధి తక్కువే అయినా చిత్రం హిట్ కావడంతో అందులో తానూ భాగం పంచుకున్నారు. ఆ తరువాత ధనుష్‌కు జంటగా నటించిన 'మారన్' తదితర చిత్రాల్లో నటించారు. తాజాగా విక్రమ్ కథానాయకుడిగా నటించిన 'తంగలాన్' చిత్రంలో ప్రత్యేక పాత్రను పోషించి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు నటుడు కార్తీకి జంటగా 'సర్దార్%-%2' చిత్రంలో నటిస్తున్నారు. అదే విధంగా తెలుగులో ప్రభాస్‌కు జంటగా 'ది రాజాసాబ్' చిత్రంలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నారు. దీంతో మాళవిక మోహన్ పాన్ ఇండియా నటిగా ముద్ర వేసుకుంటున్నారు. ఇకపోతే ఇటీవల ఈమె ఒక భేటీలో చిత్ర పరిశ్రమలో హీరోయిన్ల పరిస్థితిని ఏకరువు పెట్టారు. ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో హీరోలతో పోలిస్తే హీరోయిన్లకు ప్రాముఖ్యతనివ్వడం లేదన్నారు. ఒక చిత్రం వసూళ్ల పరంగానూ విమర్శల పరంగానూ మంచి విజయాన్ని సాధిస్తే ఆ క్రెడిట్ అవార్డులు హీరోలే పొందుతున్నారన్నారు. హీరోయిన్లు మాత్రం ఎక్కువగా గుర్తింపు రావడం లేదని వాపోయారు. అదే చిత్రం అపజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్ దురదృష్టవంతురాలు అని ముద్ర వేస్తున్నారన్నారు.

## మొదలైన తలపతి విజయ్ ఆఖరి చిత్రం



మిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా భావిస్తున్నచిత్రం 'తలపతి 69' ఈ చిత్రంలో తలపతి విజయ్ హీరోగా నటిస్తుండగా, ప్రముఖ దర్శకుడు హెచ్ వినోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం పట్ల అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొనడం విశేషం. ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా కనిపించనుంది. అలాగే మలయాళ సినిమాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన మమతా బాయిజు కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ నటులు ప్రకాష్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ మరియు బాలీవుడ్ స్టార్ బాబీ డియోల్ వంటి సీనియర్ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. విజయ్ మరియు అనిరుధ్ కాంబినేషన్ గతంలో పలు విజయాలను అందించినందున, ఈసారి మళ్లీ మాజిక్ చేసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'తలపతి 69' చిత్రం పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరగగా, ఇందులో విజయ్, హెచ్ వినోత్ మరియు మిగతా తారాగణం హాజరయ్యారు. ఈ చిత్రం విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. విజయ్ అభిమానులకు ఈ చిత్రం పండగలాంటిదిగా భావిస్తారు, మరియు ఇది విజయ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని నమ్మకంగా భావిస్తున్నారు.



## పండంటి బిడ్డకు జన్మనిచ్చిన హీరోయిన్ చిత్ర శుక్లా

టాలీవుడ్ స్టార్స్ చాలామంది ఇటీవల కాలంలో తల్లిదండ్రులయిన విషయం తెలిసిందే. నిన్న మొన్నటిదాకా వరుసగా టాలీవుడ్ లో పెళ్లి బాజాలు మోగగా, ఇప్పుడేమో వరుసగా పేరెంట్స్ అవుతూ వార్తల్లో నిలుస్తున్నారు పలువురు సెలబ్రిటీ కపుల్స్. తాజాగా తెలుగులో పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించి మంచి గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ చిత్ర శుక్లా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అది కూడా కరెక్ట్ గా తన పెళ్లి ముహూర్తానికి గుడ్ న్యూస్ అందింది అంటూ సోషల్ మీడియా వేదికగా ఈ శుభవార్తను అభిమానులతో పంచుకుంది. హీరోయిన్ చిత్రా శుక్లా సోషల్ మీడియా వేదికగా తను పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది అన్న విషయాన్ని పోస్ట్ చేసింది. నాలుగు రోజుల క్రితమే అంటే సెప్టెంబర్ 30న రాత్రి 9:31 తనకు బిడ్డ పుట్టాడని వెల్లడించిన బ్యూటీ, ఇదే ముహూర్తానికి తమకు పెళ్లి జరిగిందని, ఇప్పుడు అదే ముహూర్తానికి బాబు పుట్టడంతో ఆ టైమ్ అనేది తనకు మరింత స్పెషల్ గా మారింది అంటూ ఇంస్టాగ్రామ్ లో తన న్యూ బార్న్ బేబీ ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలో అప్పుడే పుట్టిన చిత్రా శుక్లా వారసుడు చూడడానికి క్యూట్ గా ఉన్నాడు. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ బ్యూటీ 2023 డిసెంబర్ లో వైభవ్ ఉపాధ్యాయ అనే పోలీసు అధికారిని పెళ్లాడింది. ఇప్పుడు మగ బిడ్డని ప్రసవించి, ఆ ఆనందాన్ని అభిమానులతో పంచుకుంటూ కొడుకు ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో అభిమానులు ఈ సెలబ్రిటీ కపుల్ పేరెంట్స్ గా మారినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాగా చిత్రా శుక్లా ఇండోర్ కు చెందిన అమ్మాయి. 2014 నుంచి ఈ బ్యూటీ సినిమాలు చేస్తూ వస్తోంది. బ్యాగ్రౌండ్ డాన్సర్ గా కెరీర్ ని మొదలు పెట్టిన ఈ హీరోయిన్ 2017లో రిలీజ్ అయిన 'మా అబ్బాయి' అనే తెలుగు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కి పరిచయమైంది. పెద్దగా పాపులర్ కాకపోయినా చాలా వరకు సినిమాలలో నటించింది.



## పక్కోడి జీవితంలోకి తొంగి చూస్తే?

రామ్‌కార్తీక్, కశ్వి జంటగా నటిస్తున్న చిత్రం 'వీక్షణం'. మనోజ్ పల్లేటి దర్శకుడు. పి.పద్మనాభరెడ్డి, అశోక్‌రెడ్డి నిర్మాతలు. ఈ నెల 18న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ చేతుల మీదుగా ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. చిత్ర యూనిట్‌కి భరద్వాజ్ శుభాకాంక్షలు అందించారు. పక్కోడి జీవితంలోకి తొంగి చూస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో తెలిపే సినిమా ఇదని దర్శకుడు చెప్పారు. అందరికీ గుర్తింపు తెచ్చే సినిమా ఇదని హీరో రామ్‌కార్తీక్ నమ్మకంగా చెప్పారు. ఇంకా చిత్రయూనిట్ మొత్తం మాట్లాడారు.



## మెన్షన్ హౌస్ మల్లేష్

శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రధారులుగా, బాల సతీశ్ దర్శకత్వంలో కనకమేడల ప్రొడక్షన్స్ పతాకంపై రాజేష్ నిర్మిస్తున్న చిత్రానికి 'మెన్షన్ హౌస్ మల్లేష్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని దర్శకుడు శైలేష్ కొలను లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. హీరో శ్రీనాథ్ మాగంటి వైట్ అండ్ వైట్‌లో బ్లాక్ షేడ్స్‌తో.. కింగ్ ఛైర్స్‌లో కూర్చుని ఇంటెన్స్‌గా చూస్తూ ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ఇంకా గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల, రాజేష్, మురళీధర్‌గౌడ్, రాజ్‌కుమార్ కసిరెడ్డిలను కూడా ఈ పోస్టర్‌లో చూడొచ్చు.



## ఆ నలుగురే నన్ను నిలబెట్టారు

'తెలుగు పరిశ్రమతో నాకు అనుబంధం ఏర్పడిపోయింది. ఇక్కడి ప్రేక్షకులు నన్నెంతో ఆదరిస్తున్నారు. ఈ బంధం ఇలాగే ఉండాలని ఆశిస్తున్నా. దర్శకుడు నాగ్ అశ్విన్, స్వప్నదత్ ఇద్దరు తొలుత 'మహానటి'కోసం నన్ను కలిశారు. అప్పుడు నాకు తెలుగు రాదు. కానీ ఆ రోజు వారిద్దరూ నన్ను మీ ముందు నిలబెట్టారు. ఆ తర్వాత హను రాఘవపూడి 'సీతారామం'తో గుర్తుండిపోయే విజయాన్నిచ్చారు. ఇప్పుడు వెంకీ అట్లూరి. చూడ్డానికి కుర్రాడిలా ఉంటాడు కానీ.. ప్రతిభావంతుడు. ఇందులోని ప్రతి పాత్రకూ తను ప్రాణం పోశాడు. వెంకీతోపాటు సినిమాకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా.' అని దుల్కర్ సల్మాన్ అన్నారు. ఆయన హీరోగా రూపొందిన చిత్రం 'లక్కీభాస్కర్'. మీనాక్షి చౌదరి కథానాయిక. వెంకీ అట్లూరి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ఇటీవలే సినిమా విడుదలైంది. ఈ సినిమా విజయోత్సవ సభ ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దుల్కర్ మాట్లాడారు. అతిథులుగా విచ్చేసిన దిల్‌రాజు, దర్శకులు నాగ్‌అశ్విన్, హను రాఘవపూడి చిత్ర యూనిట్‌కి అభినందనలు అందించారు. 'మా 'లక్కీభాస్కర్'తో పాటు దీపావళికి విడుదలైన సినిమాలన్నీ విజయం సాధించడం ఆనందంగా ఉంది. దుల్కర్‌తో పనిచేయాలనే కోరిక 'లక్కీభాస్కర్'తో తీరింది. సింగిల్ సిట్టింగ్‌లో కథ ఓకే చేశారాయన. మీనాక్షి చౌదరి, సచిన్ ఖేడ్‌కర్, సాయికుమార్, కసిరెడ్డి ఇలా అందరూ తమ పాత్రలకు పూర్తిగా న్యాయం చేసి సినిమాను నిలబెట్టారు. టెక్నీషియన్స్ కూడా ప్రాణం పెట్టి పనిచేశారు.' అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు. ఇంకా కథానాయిక మీనాక్షి చౌదరి, సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్, నటుడు సాయికుమార్ తదితరులు కూడా మాట్లాడారు.